క్లుప్తంగా

అర్హులకు రుణ సౌకర్యం కల్పించాలి

మరికల్: అర్హులైన నాయీబ్రాహ్మణులకు ప్రభుత్వం గృహలక్ష్మి పథకంతోపాటు రూ. లక్ష రుణ సౌకర్యం కల్పించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్‌కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని మండలస్థాయి సమావేశం నిర్వహించి మాట్లాడారు.. ప్రభుత్వం అందిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను నాయీ బ్రాహ్మణులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడిగా రఘు, గౌరవ అధ్యక్షుడిగా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా సత్యన్నా, నగేష్, ప్రధాన కార్య దర్శిగా గోపాల్, కార్యదర్శిగా సత్యనారాయణ, రామకృష్ణ, కృష్ణ, కోశాధికారిగా రాఘవేంద్ర, సలహాదారులుగా నర్సింహులు, యూత్ అధ్యక్షుడిగా శివకుమార్, గౌరవ అధ్యక్షుడిగా శ్రీహరి, ఉపాధ్యక్షుడిగా మణికంఠ, భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా చంద్రశేఖర్, కార్యదర్శిగా పవన్, రవి, కో–శాధికారిగా శ్రీకాంత్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అశోక్, రాయుడు, వేణు, నారాయణ, లక్ష్మన్న, రాములు, ఆంజనేయులు, వెంకటన్న పాల్గొన్నారు.

సీఐకి సన్మానం



మరికల్: కొత్తగా బాధ్యతలు చేపట్టిన మరికల్ సీఐ రాజేందర్‌ను మంగళవారం ధన్వాడ బీజేపీ నాయకులు మర్యదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈమేరకు సీఐ మాట్లాడుతూ.. సర్కిల్‌పరిధిలో శాంతి భద్రతలను అదుపులో ఉంచడానికి మొదటి ప్రాధాన్యం ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఉమేష్, శ్రీనివాస్‌గౌడ్, గోవర్ధన్‌గౌడ్, ఎర్రప్ప పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' దరఖాస్తు గడువు పెంచాలి

కోస్గి: ప్రభుత్వం గృహలక్ష్మి పథకంలో ఆర్థిక సాయం అందిస్తామని ప్రకటించి కేవలం మూడురోజుల సమయం ఇవ్వడం సరికాదని, దరఖాస్తు గడువును పెంచాలని కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు బెజ్జు రాములు డిమాండ్ చేశారు. స్థానిక మున్సిపల్ అధికారులు 7తేదీ నుంచి 10వరకు గడువు ఉందని, 7న ప్రకటించడంలో ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ప్రభుత్వానికి పేదలపై ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న గృహలక్ష్మీ పథకానికి సంబంధించిన గడువును పెంచాలన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ



ధన్వాడ: మండలంలోని దుడుగుతండాలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీపీ పద్మిణిబాయి, జెడ్పీటీసీ విమల మంగళవారం తనిఖీ చేశారు. పాఠశాలలో నమోదుచేస్తున్న ఫుడ్ రికార్డులను పరిశీలించారు. రోజు అంగన్‌వాడీకి ఎంతమంది చిన్నారులు వస్తున్నారు అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలసంఖ్య తక్కువ ఉందని వారిసంఖ్య పెంచేందుకు కృషిచేయాలని అంగన్‌వాడీ కార్యకర్తకు సూచించారు.

భక్తిశ్రద్ధలతో నిమజ్జనం

నర్వ: మండలంలోని లంకాల్‌లో అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే కొడిపీర్ల పండగ నిమజ్జన కార్యక్రమం మంగళవారం రాత్రి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఈ సవారి కార్యక్రమానికి విచ్చేసి పీర్లను దర్శించుకున్నారు. తమమొక్కులను చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు వాకిటి శ్రీహరి, కాంగ్రెస్ ఎన్‌ఆర్‌ఐ ఫోరం రాష్ట్ర కోర్‌కమిటీ సభ్యులు పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి, ప్రశాంత్‌కుమార్‌రెడ్డిలతో పాటు ఎంతోమంది ప్రముఖులు పీర్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారు.

కొడిపీర్లకు ప్రత్యేక ప్రార్థనలు



ఆత్మకూర్: పట్టణంలోని రాజ వీధిలోని మసీదులో ప్రతిష్ఠించిన కొడిపీర్ల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. మంగళవారం రాత్రి ఇమామేమౌలాలి గంధోత్సవాన్ని గౌస్‌సాహెబ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక పూజలు, కందూర్లు నిర్వహించి రాత్రి ఒంటి గంటకు పట్టణంలోని పుర వీధుల గుండా పీర్లను ఊరేగించారు. బుధవారం అర్ధరాత్రి, అలాగే గురువారం సాయంత్రం హసనే ఆలం, హుసేనీఆలం, ఇమామేఖాసీం, ఇమామే జలాలీ పీర్లను భక్తులు ప్రత్యేక పూజల అనంతరం ఊరేగింపు నిర్వహిస్తారు. కొడిపీర్ల ఊరేగింపు చూసేందుకు పట్టణంలోని ప్రజలతో పాటు ఇతర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. కొడిపీర్ల ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లను చేపడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఒక్కో జీపీకి రూ.20 లక్షలు

- ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

మరికల్: పల్లెల అభివృద్ధే లక్ష్యంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పల్లెగడ్డలో మంగళవారం గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఆయన భూమిపూజచేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కొత్తగా ఏర్పడిన పంచాయతీతోపాటు శిథిలావస్థకు చేరిన గ్రామ పంచాయతీల గ్రామాల్లో కూడా నూతన భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఒక్కోక్క పంచాయతీ భవనానికి రూ. 20 లక్షల నిధులు కేటాయించామన్నారు. ఎంపీపీ శ్రీకళ, సర్పంచ్ ఆంజనేయులు, రవి, కృష్ణయ్య, హన్మంతు, రాజవర్ధన్‌రెడ్డి, రామస్వామి, బసంత్ గోవర్ధన్, శ్రీను, తిరుపతయ్య, గోపాల్ పాల్గొన్నారు.

ధన్వాడ: ప్రభుత్వం నూతన పంచాయతీ కార్యాయాన్ని ఏర్పాటుచేసి మారుమూల గ్రామాలను సైతం అభివృద్ధి చేస్తుందని ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని దుడుగుతండా, చికర్లగడ్డతండాలో పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు.. రైతులకు రుణమాఫీ, మహిళలకు గృహలక్ష్మి, ఆడపిల్లలకోసం కల్యాణలక్ష్మి వంటి పథకాలను తీసుకొచ్చి ఇంటింటికీ చేరవేస్తుందన్నారు. అనంతరం చికర్లగడ్డతండాకు వెళ్లే చెరువు అలుగు కట్టను పరిశీలించారు. ఏఈతో మాట్లాడి వెంటనే సీసీరోడ్డు వేయాలని సూచించారు. జిల్లా కో–ఆప్షన్ సభ్యుడు వాహిద్, జెడ్పీటీసీ విమల, ఎంపీపీ పద్మిణిబాయి, సర్పంచ్ సువర్ణ, రాజు, గోవింద్, ఎంపీటీసీలు సుధీర్‌కుమార్, ఎంపీడీఓ సద్గుణ, ఏఈ ప్రవీణ్, బీఆర్‌ఎస్ నాయకులు వెంకట్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్, నాగేశ్వర్‌రెడ్డి, హన్మిరెడ్డి, మురళీధర్‌రెడ్డి, చందర్‌నాయక్ పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు సన్మానం



కార్మికులను సన్మానిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

ఊట్కూరు: అంతర్జాతీయ చేనేతవస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మండలంలోని చిన్నపొర్లలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేనేత కార్మికులను సన్మానించారు. ఈ సందర్భంగా డిస్ట్రిక్ చైర్‌పర్సన్ లయన్ వీరేశం మాట్లాడుతూ.. చేనేత కార్మికులు తయారుచేస్తున్న వస్త్రాలను ఆదరించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. వారంలో ఒకరోజు చేనేత దుస్తువులను ధరించాలని కోరారు. 25మంది చేనేత కార్మికులకు శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ రవీందర్‌రెడ్డి, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు అంబాదాస్, అశిరెడ్డి, నాగరాజు, డీవీ చారి, అంజన్ ప్రసాద్, అంజిరెడ్డి, శరణప్ప పాల్గొన్నారు.

ఓపెన్‌స్కూల్ వాల్‌పోస్టర్ విడుదల



వాల్‌పోస్టర్ విడుదలచేస్తున్న హరినారాయణ్‌బట్టడ్

నారాయణపేట రూరల్: వివాహిత మహిళలు, ఉద్యోగస్తులకు దూరవిద్య ద్వారా తమ చదువును కొనసాగించే అవకాశం ఉందని మున్సిపల్ వైస్‌చైర్మన్ లయన్ గవర్నర్ హరినారాయణ్‌బట్టడ్ అన్నారు. మంగళవారం స్థానిక శ్రీసాయి కో– ఆపరేటివ్ జూనియర్ కళాశాలలో ఓపెన్‌స్కూల్ వాల్‌పోస్టర్‌ను విడదలచేసి మాట్లాడారు. నేటికాలంలో చదువు ఎంతో అవసరమని, ఉన్నతవిద్య అభ్యాసనం కోసం సార్వత్రిక విద్యాలయాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. జిల్లా కేంద్రంలోనే ఇంటర్‌లోసైన్స్, ఆర్ట్స్‌గ్రూపులతో పాటు స్థానికంగానే ప్రాక్టికల్స్ నిర్వహణ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామకృష్ణ, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్దన్‌రెడ్డి, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు రాగి జావ పంపిణీ



రాగిజావ, బెల్లం ప్యాకెట్లను పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం

కృష్ణా: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మంగళవారం క్లస్టర్ హెచ్‌ఎం నిజాముద్దీన్ సీఆర్‌పీల ఆధ్వర్యంలో రాగిజావ, బెల్లం ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలనే ఉద్దేశంతో వీటిని అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం శ్రీ సద్గురు మధుసూదన్ సాయి ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు చిక్కిలను అందించారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు అమీన్‌రెడ్డి, రమేష్‌గౌడ్, ఎంఐఎస్ నరేష్‌గౌడ్, ఐఈఆర్‌పీ నాగేష్, ఉపాధ్యాయులు సురేందర్, సిద్దప్పగౌడ పాల్గొన్నారు.

అభినందన సభకు తరలిన నాయకులు



సభకు తరలుతున్న నాయకులు

మాగనూర్: జిల్లా కేంద్రంలోని ఎస్వార్‌గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం జరిగిన మత్స్యసహకార సంఘం అభినందన సభకు ఉమ్మడి మాగనూర్, కృష్ణ మండలాల నాయకులు భారీఎత్తున తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా డైరెక్టర్ ఆంజనేయులు మాట్లాడుతూ.. మత్స్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, ప్రమాదబీమా ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకటప్ప, కృష్ణ, నర్సింహ, రంగప్ప, కృష్ణయ్య, వాకిటి వెంకటయ్య, దేవప్ప, పరుశురాం, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో పవమాన హోమం



హోమం నిర్వహిస్తున్న అర్చకులు

నారాయణపేట రూరల్: మండలంలోని సింగారంలో మంగళవారం పవమానహోమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామానికి చెందిన సురేఖ, జయతీర్థాచారి దంపతుల ఆధ్వర్యంలో ఉదయం వేదపండితుల మంత్రోచ్ఛరణలతో పూజా కార్యక్రమాల అనంతరం పవమానహోమం, పూర్ణాహుతి చేపట్టారు. మధ్యాహ్నం భక్తులకు తీర్థ, ప్రసాదాలు అందించి అన్నదానం చేశారు. అంతకుముందు ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి అభిషేకం, మహామంగళహారతి తదితర పూజలు చేపట్టారు. అధికమాసంలో పూజలు, వ్రతాలు చేస్తే పుణ్యఫలం దక్కుతుందని అర్చకులు తెలిపారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

నారాయణపేట రూరల్: అభివృద్ధి కార్యక్రమాలకు హాజరయ్యే తనకు శాలువాలు, పూలమాలలువేసి డబ్బులు వృథాచేయకుండా పిల్లలకు నోట్‌పుస్తకాలు కొనివ్వాలని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సూచించారు. దీంతో మంగళవారం జరిగిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యేకు ప్రజాప్రతినిధులు, నాయకులు అందించిన నోట్‌పుస్తకాలను సాయంత్రం ఊటకుంటతండా పాఠశాలకు చెందిన చిన్నారులకు నోట్‌బుక్స్, పెన్నులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సీతమ్మ, వెంకట్ నాయక్, ఉపాధ్యాయులు శంకర్‌నాయక్, శంకర్, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులకు అండగా కేంద్ర ప్రభుత్వం



చేనేత కార్మికులను సన్మానిస్తున్న నాయకులు

అమరచింత: కేంద్ర ప్రభుత్వం చేనేత కార్మికుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి ఆదుకుంటుందని బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు కల్పన అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో మంగళవారం చేనేత కార్మికులకు శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం చేనేత వృత్తి మరుగున పడే ప్రమాదం ఉందని, వీటిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రపంచం మెచ్చుకునే స్థాయిలో చేనేత కార్మికులు జరీ చీరలను అగ్గిపెట్టెలో ఇమిడే విధంగా తయారు చేస్తున్న ఘనత మన తెలుగు వారికే దక్కిందన్నారు. కార్యక్రమంలో ఆత్మకూర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహేశ్వరి, పట్టణ బీజేపీ అధ్యక్షుడు క్యామ భాస్కర్, చేనేత సొసైటీ ప్రధాన కార్యదర్శి క్యామ శ్రీను, ఉపాధ్యక్షుడు వగ్గు రామలింగం, నరాల సిద్దురాములు, మేర్వ అనిల్, వెంకటేష్, క్యామ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాధితుడికి సెల్‌ఫోన్ అందజేత

నారాయణపేట రూరల్: పట్టణానికి చెందిన దొరెపల్లి భీమయ్య అనే వ్యక్తి మంగళవారం శ్రీసత్యనారాయణ చౌరస్తాలో తనసెల్ ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. దీన్ని గుర్తించిన హోంగార్డు శ్రీనివాసులు పీఎస్‌లో అప్పగించాడు. భీమయ్య తన మొబైల్‌కోసం స్టేషన్‌కు రాగా ఆయనకు ఫోన్ అందజేశారు.

భక్తిశ్రద్ధలతో రఫియొద్దీన్‌షా ఖాద్రీ ఉర్సు



స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం రామయ్య బౌలీలోగల హజ్రత్ షేక్ రఫియొద్దీన్‌షా ఖాద్రీ దర్గా ఉర్సు సోమవారం రాత్రి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గంధోత్సవం వైభవంగా నిర్వహించారు. దర్గాలో పూలు, చాదర్లు సమర్పించి ప్రత్యేక ఫాతేహా, అనంతరం ఫంక్షన్ హాల్లో ధార్మిక సభ నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన మహ్మద్ రఫీయోద్దీన్ హుస్సేని, మహ్మద్ మహమూద్ హుస్సేని, అబ్దుల్ మొహిమిన్, రిజ్వాన్‌పాష ఖాద్రీ, ఇఫ్తేకార్, కర్నూల్‌కు చెందిన హుస్సేని పీర్ హుస్సేని, కర్ణాటక గోగి షరీఫ్‌కు చెందిన సయ్యద్ షా చందా హుస్సేని పాల్గొని ధార్మిక సందేశాలు ఇచ్చారు. ప్రతి ఒక్కరూ ధర్మమార్గంలో నడవాలని పిలుపునిచ్చారు. పలువురు ఆలపించిన నాతేషరీఫ్‌లు (భక్తిగీతాలు) అలరించాయి. దర్గా ముతవల్లీ షైక్ సైఫొద్దీన్ ఖాద్రీ, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ రహెమాన్, మౌలానా గయాజ్‌పాష ఖాద్రీ, వారిస్‌పాష ఖాద్రీ, జహంగీర్‌పాష ఖాద్రీ, ఇబ్రాహీం నక్షబంది, లాయఖ్ పాష ఖాద్రీ, ఖాజామైనద్దీన్, అజీజ్ మాదుం, అబ్దుల్ ఖాదర్ షరీఫ్ పాల్గొన్నారు.

గృహలక్ష్మి దరఖాస్తుల స్వీకరణ



ఊట్కూర్‌లో తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న అధికారి



మాగనూర్ తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరిస్తున్న ఫరీద్

ఊట్కూరు: స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం గృహలక్ష్మి పథకానికి సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ తిరుపతయ్య మాట్లాడుతూ.. దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రత్యేక డెస్క్‌ను ఏర్పాటు చేశామన్నారు. సూపరింటెండెంట్ సమీం సుల్తానాకు దరఖాస్తులను అందించాలని కోరారు. సుమారు 150 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వీఆర్‌ఏలు శ్రీనివాస్, కౌసర్‌పాష, సురేష్, రాజప్ప, శివానంద్, భీంరావు పాల్గొన్నారు.

మక్తల్: తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం గృహలక్ష్మీ పథకానికి సంబంధించిన దరఖాస్తులను స్వీకరించారు. కార్యాలయంలో ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటచేశారు. దాదాపు 60మంది చేసుకున్నారు.

ధన్వాడ: ఇళ్లులేనిపేదలకు గృహాలను నిర్మించుకునేందుకు చేపట్టిన గృహలక్ష్మీ దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయంలో అందించాలని ఇంచార్జి తహసీల్దార్ గాయత్రి తెలిపారు. దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే వారు నేరుగా తమ దరఖాస్తులను అందించేందుకు ప్రత్యేక కౌంటర్‌ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నెల 10లోపు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలన్నారు.

మాగనూర్: రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాల కోసం ప్రవేశ పెట్టిన గృహలక్ష్మి పథకం సద్వినియోగం చేసుకోవాలని రికార్డు అసిస్టెంట్ ఫరీద్ అన్నారు. చివరి తేదీ ఈనెల 10 వరకు మాత్రమే ఉందని, దరఖాస్తులో లబ్ధిదారులు తమ పాస్‌ఫొటో, రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, ఓటర్‌ఐడీ కార్డు, కుల, ఆదాయ ధృవపత్రాలు జతపర్చాలన్నారు.

నర్వ: ప్రభుత్వం ఇళ్లులేనిపేదలకు గృహాలను నిర్మించుకునేందుకు చేపట్టిన గృహలక్ష్మీ దరఖాస్తులను తహసీల్దార్ కార్యాలయంలో అందించాలని తహసీల్దార్ రాజగణేష్ తెలిపారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ.. దరఖాస్తు చేసుకునేందుకు వచ్చే వారు నేరుగా తమ దరఖాస్తులను అందించేందుకు ప్రత్యేక కౌంటర్‌ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అర్హులైన వారు తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కోస్గి: గృహలక్ష్మీ పథకం ద్వారా సొంతంగా ఖాళీ స్థలం ఉన్న మహిళలు, వితంతువులకు ఇంటినిర్మాణంకోసం రూ.3 లక్షలు మంజూరు చేస్తుందని, అర్హులైన మహిళలు, వితంతువులు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ శశిధర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 10వరకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కౌంటర్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అధికారులు

మాగనూర్: మండలంలోని ఓబ్లాపూర్‌లో మంగళవారం ఎన్నికల ఓటింగ్ యంత్రం(ఈవీఎం)పై కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్, వీవీ ప్యాట్‌లు పనిచేసే విధానంపై కళాజాతతో అవగాహన కల్పించారు. స్వయంగా ఓటువేసి అనుమానాలను నివృతి చేసుకునేందుకు డెమో ఈవీఎంలు ఏర్పాటు చేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు, ఓటర్లు సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్‌ఐ శ్రీశైలం కోరారు. కార్యక్రమంలో ఓబ్లాపూర్ సర్పంచ్ నారాయణ, కళాజాత బృందం, కానిస్టేబుల్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌సీ బకాయిలు చెల్లించాలి



వాల్‌పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

నారాయణపేట రూరల్: ప్రభుత్వ ఉపాధ్యాయుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వెంటనే పీఆర్‌సీ కమిటీనివేసి జూలై 1నుంచి ఐఆర్‌ను మంజూరు చేయాలని యూపీఎస్‌సీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నెల 12న జిల్లా కేంద్రాల్లో చేపడుతున్న ధర్నావాల్‌పోస్టర్‌ను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ట్రెజరీలో ఆమోదం పొందిన సప్లమెంటరీ బిల్లులు, సెలవుజీతాలు, జీపీఎఫ్, టీఎస్‌జీఎల్‌ఐ క్లేయిమ్స్, పెన్షన్ బెనిఫిట్స్, పీఆర్‌సీ బకాయిలు ఏడాది కాలంగా చెల్లించలేదని వాపోయారు. పీఈటీ, పండితుల అప్‌గ్రేడేషన్ ప్రక్రియ పూర్తిచేయాలని, సీపీఎస్ రద్దుచేసి పాతపెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రెడ్డప్ప, బాలాజి, బీమయ్య, రమేష్, ధర్మరాజు, వాల్యానాయక్, గోవింద్, వసంత్‌రావు, బస్వరాజు, విజయ్ పాల్గొన్నారు.

తప్పని కాలినడక

- పల్లెలకు వెళ్లని బస్సులు
- ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్న వైనం



పెద్దపోర్ల నుంచి స్టేజీ వరకు కాలినడకన వస్తున్న విద్యార్థులు



కొల్లూర్ స్టేజీ వద్ద బస్సుకోసం వేచి ఉన్న విద్యార్థులు

ఊట్కూర్: ప్రభుత్వం పల్లెపల్లెకు బీటీరోడ్డు సౌకర్యం కల్పించినా, ఆర్టీసీ అధికారులు బస్సుసౌకర్యం కల్పించకపోవడంతో విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. విద్యార్థులు ఉన్నత చదువులకై పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లేందుకు కాలినడక తప్పడం లేదు. మండలంలో సమస్తాపూర్, పెద్దపోర్ల, మల్లెపల్లి, లక్ష్మీపల్లి, ఓబ్లాపూర్ గ్రామాలకు ఇటీవల ప్రభుత్వం బీటీరోడ్డు వేసింది. పెద్దపొర్ల, చిన్నపొర్ల, ఓబ్లాపూర్, కొల్లూర్ విద్యార్థులు నారాయణపేట, మక్తల్ కళాశాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందుపడుతున్నారు. విద్యార్థులకు తమగ్రామాల నుంచి స్టేజీవరకు నడుచుకుంటూ వస్తున్నారు. వారంరోజుల క్రితం విద్యార్థులకు బస్సుసౌకర్యం కల్పించాలని పీడీఎస్‌యూ నాయకులు డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందించారు. ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రతి గ్రామానికి బస్సులు నడిపించాలని ప్రజలు కోరుతున్నారు.

స్టేజీ వరకు నడుస్తున్నాం..



నారాయణపేట పట్టణంలో ఇంటర్ చదువుతున్నా. గ్రామానికి బస్సు రాదు. గ్రామం నుంచి రోజు 30మంది విద్యార్థులు మక్తల్–నారాయణపేటకు ఉన్నత చదువుల కోసం వెళ్తుంటారు. గ్రామం నుంచి స్టేజి వరకు 3 కి.మీ. దూరం ఉంది. రోజు స్నేహితులతో కలిసి స్టేజ్ వరకు నడుస్తున్నాం.

– బాలకృష్ణ, విద్యార్థి, కొల్లూర్

ప్రైవేట్ వాహనాలు..



గ్రామానికి బీటీ రోడ్డు సౌకర్యం కల్పించి ఏడాది అవుతుంది. బస్సు సౌకర్యం లేకపోవడంతో ఆటోలు, జీపులను ఆశ్రయిస్తున్నాం. పలుమార్లు ఆర్టీసీ అధికారులకు తెలిపినా పట్టించుకోవడం లేదు. అధికారులు స్పందించి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి.

– మహ్మద్ రఫి, పెద్దపొర్ల,

ప్రయత్నిస్తాం..

గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాల్సి ఉంది. ఇప్పటికే వివిధ గ్రామల ప్రజలు, విద్యార్థులు వినతి పత్రాలు ఇచ్చారు. బస్సు రూట్‌లలో విచారణ చేపట్టి అవసరమైన గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించేందుకు ప్రయత్నిస్తాం.

– లక్ష్మీసుధా, డిపో మేనేజర్, నారాయణపేట

భక్తిశ్రద్ధలతో హజ్రత్ గంధోత్సవం



హజ్రత్‌ల గంధోత్సవంలో పాల్గొన్న ముర్షద్‌లు, భక్తులు

ఆత్మకూర్: పట్టణంలోని హజ్రత్ సయ్యద్ షా సాహెబ్, హజరత్ సయ్యద్ మౌలాన సాహెబ్‌ల ఉర్సు మంగళవారం రాత్రి ఘనంగా ప్రారంభమయ్యాయి. రాత్రి గంధోత్సవాన్ని స్థానిక ఎక్బాల్ బిన్ సయ్యద్ ఇంటి నుంచి మేళతాలాలతో ఊరేగింపుగా దర్గా షరీఫ్‌కు చేర్చారు. అనంతరం దీపారాధన, ఖవ్వాలీ కార్యక్రమాలు చేశారు. ప్రముఖ ఖవ్వాలి గాయకుడు హాశం ఆలపించిన గేయాలు ఆకట్టుకున్నాయి. వట్టెం షరీఫ్ చిస్తీమిర్జాయి వఖలందరి ముర్షద్ ఖాజబాబా సాహెబ్, మతీన్, ఇస్మాయిల్ సాహెబ్ ముఖ్య అతిథులుగా హాజయ్యారు. బుధవారం ఉదయం 11గంటలకు ఖత్మే ఖురాన్‌ఖాని, ఫాతేహా, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ఎఖ్బాల్ బిన్ సయ్యద్, ఖమర్‌బిన్ సయ్యద్, గయాసుద్దీన్, జావెద్, బాబుమియా, మగ్బూల్, ఫయాజ్, హాశం, ఇబ్రహీం, రహ్మతుల్లా , సాధిక్, ఫెరోజ్, అజ్మతుల్లా, షోయబ్, రియాజ్‌అలీ, ఇస్మాయిల్, ఆయూబ్‌ఖాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.